

# రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి

**జిల్లా కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే బొలిశెట్టి**

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** శనివారం తాడేపల్లిగూడెం ఏరియా హాస్పిటల్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ ల్యాబ్, ఐ.పి. హెచ్ ల్యాబ్ లను, అన్ని వార్డులను క్షుణ్ణంగా పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రసూతి వార్డులో నవజాత శిశువు తల్లులను పలకరించి వైద్య సేవలు బాగా ఉన్నాయా, డెలివరీలు, ఆపరేషన్స్ బాగా చేస్తున్నారా, మీకేమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ప్రశ్నించారు. వైద్య సహాయం బాగుందని, ఏ ఇబ్బందులు లేవని అందుతున్న సేవలపై వారు సంతృప్తిని వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హాస్పిటల్లోని వైద్యులతో మాట్లాడుతూ సమయపాలన కచ్చితంగా పాటించాలని, రాత్రి విధుల్లో డ్యూటీ డాక్టరు తప్పకుండా ఉండాలని ఆదేశించారు. హాస్పటల్ పై ఏ విధమైన ఫిర్యాదులు వచ్చిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పేదలకు వైద్య సహాయం అందించడం ఒక గొప్ప అదృష్టంగా భావించాలన్నారు. పేద, మధ్యతరగతి వర్గాలు ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్యం పొందుతారని, అటువంటి వారిని ఆప్యాయంగా పలకరిస్తూ వైద్య సహాయం అందిస్తే త్వరగా కోలుకుంటారన్నారు. ఆసుపత్రికి అవసరమైన చిన్న చిన్న పరికరాలను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచుకోవాలి సూచించారు. హాస్పటల్ లోపల, బయట పరిసర ప్రాంతమంతా ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఔషధ భాండాగారాన్ని తనిఖీ చేసిన సందర్భంలో స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. హాస్పిటల్ తనిఖీ సందర్భంలో తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ ప్రగడ సూర్యనారాయణ, ఆర్.ఎం.ఓ తాతారావు, హాస్పటల్ వైద్యులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.


17 వ సంవత్సరం
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,15 సెప్టెంబర్ 2024




# రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి





## రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పార్థసారథి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రజానీకం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర గృహనిర్మాణ సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి నూజివీడు మండలం మీర్జాపురం గ్రామం, నూజివీడు పట్టణంలో ఆర్, ఆర్, పేట,మొగల్రాజు పురంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ప్రతిష్టించిన విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి నవరాత్రుల సందర్భంగాప్రతిష్టించిన గణేశ్నికి గత 8రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించిన కమిటీ సభ్యులు లడ్డూ వేలం పాట వేయగా వచ్చిన నగదును విజయవాడ వరద బాధితులకు సహాయార్థం వెచ్చించనట్లు కమిటీ సభ్యులు తెలిపారు మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలనిఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నా మంత్రి నూజివీడు నియోజకవర్గ ప్రజలు జిల్లా ప్రజలందరికీ సకలశుభాలుకలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు.

విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు అమలుకు ప్రజలు సహకరించాలన్నారు. భారీవర్షాలు,వరదల నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలతో వినాయక చవితి నవరాత్రుల పండుగ సంబరాలు జరుపుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు పి,సాంబశివరావు,తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు తదితరులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఎంపి అధ్వర్యంలో జాబ్ మేళాలో 566 మంది ఎంపిక

## నియామక పత్రాలు అందచేసిన పుట్టా మహేష్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా యంపి పుట్టా మహేష్ కుమార్ మరో ముందడుగు వేశి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకుల కోసం జాబ్ మేళా శనివారం ఏలూరులో గిరిజన భవన్ లో నిర్వహించారు. 1226 మంది హాజరుకాగా 566 మంది ఎంపికయ్యారు.ఎంపికైన వారికి ఎం పి పుట్టా మహేష్ కుమార్ నియామకపత్రాలు అందచేశారు. ముందుగా ఎంపీ జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళా ను ప్రారంభించారు.అనంతరం జాబ్ మేళాను ఉద్దేశించి మాట్లాడుతూ ముందుగా ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఉద్యోగాలకోసం దరఖాస్తు చేసుకున్న యువతీ యువకుల కోసం వారి నైపుణ్యల ప్రకారం ఈరోజున 11 కంపెనీలు వచ్చాయన్నారు. నైపుణ్యం లేని అభ్యర్థుల వలన కంపెనీలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తమపై ఉందని ఎంపీ అన్నారు. స్కిల్స్ నేర్చుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల పై ఉందన్నారు. కంపెనీలు లాభాల కోసం పనిచేస్తాయి నైపుణ్యం గల యువత కోసం చూస్తున్నాయి. వచ్చే రోజుల్లో మరిన్ని కంపెనీలు తెస్తాము. రెజ్యూమ్ లు పంపినంత మాత్రాన ఉద్యోగాలు రావు సంబంధిత విధాగం లో నైపుణ్యత పెంచుకోవాలన్నారు. వచ్చే రోజుల్లో పెద్ద ఐటి కంపెనీలు తీసుకువస్తామన్నారు. అందరికి ఉద్యోగాల కల్పనే తన ధ్యేయమన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.ఏలూరుకు పెద్దఎత్తున పరిశ్రమలు తెస్తానన్నారు. స్కిల్ సెన్సెస్ చేయిస్తానన్నారు. స్కిల్ ఇంక్యుబేషన్ సెంటర్ తీసుకువస్తానన్నారు.. ప్రతి ఒక్కరికి కూడా ఉద్యోగాలు వచ్చే వరకు స్థానిక యువతీ యువకులకు ఒక అన్నగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాట్రు బాలు,మాగంటి హేమసుందర్,ముమ్మిడిచింతయ్య,నందిగం బాబి, కరణం పెద్దిరాజు,దాసరి అంజనేయులుస్థానిక కూటమి నాయకులు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి నుండి 40 కుటుంబాలు టిడిపిలో చేరిక

**సీఎం చంద్రబాబు పాలనాదక్షత చూసి జిల్లా, రాష్ట్రస్థాయిలోనూ పలువురు చేరిక**

**మాజీ జడ్పిటిసి నల్లూరి చలపతిరావు వెల్లడి**





**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** రాజపోతేపల్లి గ్రామంలో మాజీ జడ్పిటిసి సభ్యులు నల్లూరి వెంకట చలపతిరావు ఆద్వర్యంలో శనివారం వైయస్సార్సీపికి చెందిన షుమారు నలబై కుటుంబాలకు చెందిన నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు.


ఈసందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు, అపార అనుభవజ్ఞులు, 75 ఏళ్ల వయసులో కూడా యువకుడిలా ఎంతో ఉత్సాహంతో ప్రజల కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విధానాలకు ఆకర్షితులై మా స్వగ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు, ఏ విధంగా జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో కూడా పలువురు టిడిపిలో చేరడం శుభ పరిణామం అన్నారు. ఇటీవల విజయవాడలో వచ్చిన వరదల్లో మోకాలు లోతు నీళ్లలో దిగి, ట్రాక్టర్ పైన, ప్రొక్లైనర్ పైన,పడవలోను పర్యటించి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఎంతో ఓదార్పు కలిగించారని, ఆహార పొట్లాల నుండి నీరు, పాలు,మందులు సమకూర్చి వరద నీటిలో చిక్కుకున్న ప్రజలను అక్కున చేర్చుకున్నారని అన్నారు. అదేవిధంగా కొల్లేరు ప్రాంతంలో ప్రజలను కూడా కలిసి సీఎం చంద్రబాబు భరోసా కల్పించారని చలపతిరావు పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో జిల్లాలోనూ, రాష్ట్రస్థాయిలోనూ ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కృషి చేస్తున్నదని అన్నారు. కాగా పార్టీలో చేరిన వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి చలపతిరావు సాదరంగా వారిని ఆహ్వానించారు.

## సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్లో ఘనంగా ఓనం పండుగ




**ఏలూరు,మేజర్‌న్యూస్:** సర్ సి.ఆర్.ఆర్ .పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో శనివారం ఓనం పండుగని ఎంతో ఘనంగా నిర్వహించారు. సీబీఎస్ఈ బోధన విధానంలో అన్ని మతాల పండుగలను ఎలా నిర్వహిస్తారో విద్యార్థులకు వివరంగా విశదీకరించారు.ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. పాఠశాల ప్రిన్సిపల్ సాయికుమారి శంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ఓనం పండుగ ప్రాశస్త్యం గురించి వివరించారు.ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో చక్కగా తమ పిల్లల్ని కేరళ సాంప్రదాయ వస్త్రాలంకరణలో ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి అలంకరించి పంపటం విశేషం అని పాఠశాల కరస్పాండెంట్ వంకినేని రఘుకుమార్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. పాఠశాల ప్రాంగణాన్ని పూలతో, రంగవల్లికలతో అందంగా అలంకరించడం పలువురిని ఆకర్షించింది.

# ఈఎన్‌టీ శస్త్ర చికిత్సల్లో విప్లవాత్మక మార్పులు







**రాష్ట్రస్థాయి చెవి,ముక్కు, గొంతు వైద్యుల 42వ వార్షిక సమావేశంలో మండలి చైర్మన్ మోషేన్‌రాజు,ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం,మేజర్‌న్యూస్:** వైద్యరంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా చెవి,ముక్కు,గొంతు శస్త్ర చికిత్సల్లో సైతం విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని శాసన మండలి చైర్మన్ కోయ్యే మోషేన్ రాజు అన్నారు. స్థానిక రాధాకృష్ణ కన్వరెన్స్ హాల్లో మూడు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి చెవి ముక్కు గొంతు వైద్యుల 42వ వార్షిక సమావేశంలో మోషేన్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కొత్త వైద్య విధానాన్ని తీసుకురావడానికి ఇటువంటి సదస్సులు వైద్య రంగానికి ఎంతో ఉపకరిస్తాయని అన్నారు. మానవ శరీరంలో గుండె మాత్రమే ప్రధానమైని అనుకుంటారు గానీ చెవి, ముక్కు, గొంతు కూడా ఎంతో ముఖ్యమని, ఈ మూడు విభాగాలు కూడా చాలా ముఖ్యమని, ఈ మూడు భాగాలే ప్రధమమని అన్నారు. భీమవరం ప్రాంతంలో ఈఎన్‌టీ వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయడం ఎంతో అభినందనీయమని మోషేన్ రాజు అన్నారు. చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్సల కోసం గతంలో కార్పొరేట్ నగరాలకు వెళ్లాల్సి వస్తుండేదని, భీమవరంలో భారత దేశ స్థాయిలో ఈఎన్ టీ వైద్యం అందిస్తున్నారని అన్నారు. మ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) మాట్లాడుతూ ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన అవసరమని, లోపాలను ముందే గమనిస్తే పరిష్కార మార్గాలు ఎన్నో ఉంటాయని అన్నారు.పద్మశ్రీ డా.జేఎమ్ హ్యాన్స్, పద్మశ్రీ డా.మిలింద్ వికీర్‌తనే, డా.కేకే.రామలింగం మాట్లాడుతూ చెవి, ముక్కు, గొంతు వ్యాధులకు చికిత్సా విభాగం చాలా ముఖ్యమైనదని, న్యూరాలజీ సర్జరీ, కేన్సర్ సర్జరీ విభాగాలకు ఇది అనుసంధానంగా ఉంటుందని అన్నారు. ప్రముఖ చెవి ముక్కు గొంతు వైద్యులు డా.నడింపల్లి రాజన్‌రాజుకు జీవిత సాఫల్య పురస్కార అవార్డు, లెజెండ్ ఆఫ్ ఈఎన్ టీ అవార్డులను పద్మశ్రీ డా. జేఎమ్ హ్యాన్స్, పద్మశ్రీ డా.మిలింద్ వికీర్ తనే, డా.కేకే రామలింగం లకు అందించి సత్కరించారు.కార్యక్రమంలో ఆశ్రమ వైద్య కళాశాల డైరెక్టర్ రతీదేవి, రాష్ట్ర అధ్యక్షులు డా.నడింపల్లి శంకర్ కుమార్ వర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.గొట్టుముక్కల బాలకృష్ణంరాజు,డా.శేఖర్‌రెడ్డి, డా.హరినాథ్, డా.పిఎస్ఎన్. మూర్తి, డా.మధుసూదన్ రావు, డా.ఎన్. ప్రభాకర్ రావు, డా.ఎస్ కే.అప్పారావు,డా.శ్రీనాథ్,డా.కుమార్ చౌదరి, డా.పాపారావు, డా.బాలకృష్ణంరాజు,డా.సూర్యప్రకాష్‌రావు,వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన డాక్టర్లు పాల్గొన్నారు.

# అద్దేపల్లి సేవలు నేటి యువతరానికి తెలియాలి





**- మంత్రి నిమ్మల రామానాయుడు**

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** శ్రీఅద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి 125 జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, అద్దేపల్లి చిత్రపటానికి పూల మాలలువేసి మంత్రి ఘన నివాళులర్పించారు. కేక్ ను మంత్రి కట్ చేశారు. సేవా కార్య క్రమంలో భాగంగా 98 వ రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించగా పలువురు యువకులు రక్త దానం చేశారు. ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, విద్యాదాత, నిస్వార్థ ప్రజా సేవకులు అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి పోరాట స్ఫూర్తి, దాతృత్వ సేవలు, త్యాగాలు నేటి భావితరాలతో పాటు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఆ స్ఫూర్తిని తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఆయన జయంతి వేడుకలను ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంవత్సరం పొడవునా ప్రతినెలా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.పాలకొల్లులో ఆనాడు కళాశాలల ఏర్పాటుకు తన దగ్గర డబ్బులు సమకూరక పోతే స్వంత మిల్లును అమ్మి కళాశాలను ఏర్పాటు చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. విద్య దాతగా లక్షాలాది మందికి అద్దేపల్లి ఆనాడే విద్యను అందించారన్నారు. 2024 మూడవసారి నియోజకవర్గ ప్రజలు మంచి మనసుతో మంచి మెజార్టీతో శాసనసభకు పంపారని, రాష్ట్ర మంత్రిగా అవకాశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కల్పించారన్నారు. మూడు కార్యక్రమాలు నా చేతులు మీదుగా జరుపుకునుట అదృష్టంగా భావిస్తున్నాని మంత్రి తెలిపారు. స్వాతంత్రం ఉద్యమ స్ఫూర్తిని ఆనాడు ప్రజల్లో కలిగించేందుకు పాలకొల్లు వచ్చిన గాంధీజీ ఆయన ఇంట బసచేసారని మంత్రి గుర్తు చేసారు. బ్రిటిష్ పాలనలో పాలకొల్లు పురపాలక సంఘం చైర్మన్ పనిచేశారని, వారికి వ్యతిరేకంగా కౌన్సిల్ సమావేశం నిర్వహించిన ధైర్యవంతుడని, ప్రజాభివృద్ధికి పాటుపడిన ప్రజా నాయకుడని అన్నారు. పాలకొల్లు మొదటి శాసన సభ్యునిగా విలువలు కల రాజకీయాలు చేసి, ప్రజా సేవ అంటే ఏమిటో ప్రజలకు చూపించారని మంత్రి తెలిపారు. కళాశాలలో గదులు చాలక ఒకే గదిలో రెండు క్లాసులు బోధించుట అధ్యాపకుడిగా పనిచేసిన నాకు ఆ భాధలు తెలుసునన్నారు. అదనపు క్లాసు రూమ్ లు ఏర్పాటు, కళాశాల సుందరీకరణ కోసం, కార్పొరేటు కళాశాల దీటుగా కళాశాలను తీర్చిదిద్దుతానని మంత్రి అన్నారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదని, దాతల నుండి సేకరించిన రక్త ద్వారా ప్లాస్మా, ప్లేట్లెట్స్, రక్తం మూడు విభాలుగా విభజించి మరో ముగ్గురికీ ప్రాణాలను కాపాడవచ్చునని అన్నారు.18 సంవత్సరాలు నుండి 55 ఏళ్ల లోపు ఉన్నవారు రక్తదానానికి అర్హులని, స్వచ్ఛందంగా రక్తదానం ఇచ్చుటకు ముందుకు రావాలన్నారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు రెండు నెలలు ఒకసారి రక్తాన్ని ఇవ్వవచ్చునని, ఇది ఒక మహా పుణ్య కార్యక్రమాన్ని మంత్రి తెలిపారు. కళాశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి విగ్రహాన్ని, కళాశాల అధ్యాపకులు ఏర్పాటు చేసి సరస్వతి విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు.ఆర్యవైశ్య ప్రముఖులు 11 మందికి శాలువా, జ్ఞాపిక, గజమాలను వేసి మంత్రి నిమ్మల రామానాయుడు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్,మాజీ శాసనసభ్యులు బంగారు ఉషారాణి, కళాశాల ప్రిన్సిపాల్ వి.కె.మల్లేశ్వరరావు, నాయకులు జివీ, పెచ్చేటి బాబు, మామిడి శెట్టి పెద్దిరాజు, ఉన్నమట్ల కబర్ధి, బోణం చినబాబు, కోడి విజయ భాస్కర్, కర్నేని రోజారమణి, కర్నేని గౌరు నాయుడు, గొట్టుముక్కల సూర్య నారాయణ రాజు, మహమ్మద్ జానీ, రావూరి అప్పారావు, పాలవలస తులసీ రావు,పీతల శ్రీనివాస్, చినమిల్లి గణపతి రావు, అద్దేపల్లి కుటుంబ సభ్యులు, సమన్మయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు, పట్టణ ప్రముఖులు,అధ్యాపకులు,టిడిపి,జనసేన, బిజెపి నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## యండగండి జూనియర్ కాలేజీని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్



**ఉండి, మేజర్ న్యూస్ :**ఉండి మండలంలోని యండగండి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శనివారం ఆకస్మిక సందర్శించారు. క్లాస్ రూమ్‌లోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. బాగా చదువుకుని మంచి భవిష్యత్తుని సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రామ ప్రియను కాలేజీలో ఏన్నీ గ్రూపులు వున్నాయి,ఎంతమంది చదువు చున్నారు అని కలెక్టర్ ప్రశ్నించారు. ఎంపిసి , సీఈసి, హెచ్ఈసి గ్రూపులు అన్ని కలిపి 105 మంది విద్యార్థులు చదువుతున్నారని కలెక్టర్ నాగరాణికి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మరింత ఎక్కువ మంది విద్యార్థులు కాలేజీలో జాయిన్ అయ్యేలా చూడాలన్నారు. క్లాస్ రూములు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

## లక్ష్యాన్ని ఎంచుకుంటే సాధించలేనిది ఉండదు

**సాఫ్ట్వేర్ నిపుణులు రామ్మోహన నాయుడు**






**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఇప్పటి నుండే లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా అడుగులు వేస్తే సాధించలేనిది ఏమీ ఉండదని ప్రముఖ సాఫ్ట్వేర్ నిపుణులు, అమెరికాలోని టాబ్నర్ కంపెనీ వ్యవస్థాపకులు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం మండలంలోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంత్రోత్సవ2కె 24 ఈవెంట్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సరియైన మార్గాన్ని ఎంచుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునన్నారు. ప్రపంచంలో ఎంతోమంది మేధావులు విద్యార్థి దశ నుండి లక్ష్యం వైపు అడుగులు వేశారని ఆయన గుర్తు చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని అభివృద్ధి చేసుకుని, ప్రయత్నం చేస్తేవిజయం మీదే అన్నారు. మేము కూడా మీ వలె ఇంజనీరింగ్ చదివి సాధించాలని పట్టుదలతో కృషి చేయడం వలన ఈ స్థానంలో ఉన్నట్లు ఆయన తెలిపారు. విద్యాసంస్థల చైర్మన్ కె.వి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, పు లపర్తి వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గంలో విద్యా వైద్యానికి, ఇబ్బందులు పడుతున్న ఎంతో మందిని నాయుడు ఆదుకుంటున్నారని, ఎవరికి ఏ కష్టం వచ్చినా నాయుడు తలుపు తడుతున్నారని ఆయన సేవలను ప్రశంసించారు. రెండు రోజులుగా జరిగిన కార్యక్రమంలో వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి అనేకమంది విద్యార్థులు పాల్గొన్నారు. వారికి సర్టిఫికెట్లు, బహుమతులనుప్రధానం చేశారు.విద్యా సంస్థల తరపున నాయుడును ఘనంగా సత్కరించారు. ఈ కళాశాలకు చెందిన పలువురు హెచ్వోడీలు పాల్గొన్నారు.



## లోకదాలతో ద్వారా సత్వర న్యాయం

**కైకలూరు,మేజర్‌న్యూస్:** నేషనల్ లోక్ అదాలత్ కైకలూరు కోర్టు వద్ద నిర్వహించినట్లు చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ వివి ఎన్‌విలక్ష్మి తెలిపారు.ఇరుపక్షాల కక్షిదారులకు లోకదాలతో ద్వారా సత్వర న్యాయం లభిస్తుందని సీనియర్ సివిల్ జడ్జ్, మండల లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ లక్ష్మి సూచించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి లక్ష్మి మాట్లాడుతూ దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న కేసులకు రాజీమార్గం ద్వారా న్యాయం చేయడం.. క్షణికావేశంలో ఒకరిపై ఒకరు నమోదు చేసుకున్న కేసుల్లో రాజీ చేసుకునేందుకు లోకదాలత్ సులువైన మార్గమన్నారు. రాజీ పడదగ్గ కేసుల్లో ఇరుపక్షాల కక్షిదారుల ఆమోదం మేరకే రాజీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే బాల కార్మికుల నివారణ గురించి, పిల్లలు విద్య హక్కులు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది వడ్లాని శ్రీరామచంద్రమూర్తి, ప్యానెల్ న్యాయవాది పి పవన్ కాంత్, పి. ప్రసన్నకుమార్,అడ్డగర్ల రాంబాబు, జితేంద్ర ,శ్రావణి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారు పి. ఎల్. వి. లు, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ



**కైకలూరు,మేజర్ న్యూస్:** వరద ప్రభావంతో కైకలూరు మండలం ఆటపాక గ్రామం (జాన్ పేట)లో వరద ముంపునకు గురై నీటమునిగిన ఇంటిలో ఉన్న కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు(బియ్యం 25 కేజీలు – కందిపప్పు కేజీ – పంచదార కేజీ – మంచి నూనె కేజీ) పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ తలారి మణేమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,జిల్లా టిడిపి రజక సాధికారిక డైరెక్టర్ కంచర్ల రామకృష్ణ,గ్రామ టిడిపి అధ్యక్షులు రాయినూతల సునీల్,తలారి జాన్ విల్సన్,కొదమల యోహాను, పిల్లనగ్రోవి రఫాయేలు,జనసేన నాయకులు బొబ్బిలి సాయి, తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ల వినియోగంతో లాభసాటి వ్యవసాయం

**– జిల్లా కలెక్టర్ నాగరాణి**



**ఉండి,మేజర్‌న్యూస్ :** డ్రోన్ల వినియోగంతో లాభ సాటి వ్యవసాయం చేయవచ్చని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.శనివారం ఉండి మండలంలోని యండగండి గ్రామంలో రైతుల పొలంలో డ్రోన్ల ద్వారా పురుగు మందులు పిచికారీ చేసే కార్యక్రమమును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పరిశీలించి రైతులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ ఖర్చులు తగ్గించడానికి డ్రోన్ ల ద్వారా స్ప్రేయర్ చేసే విధానముపై అవగాహన కల్పించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నమో దీదీ ప్రోగ్రాం కింద జిల్లాలో ఆరు సెల్ఫ్ వెల్ఫేర్ గ్రూపులను సెలెక్ట్ చేసి కేంద్ర ప్రభుత్వ సహకారంతో కోరమాండల్, మహేంద్ర మహేంద్ర కంపెనీలు ద్వారా సుమారు 60 లక్షలు విలువ గల 6 డ్రోన్లను ఆరు గ్రూపులకు ఉచితంగా ఇవ్వటం జరిగిందన్నారు.ఆంధ్రప్రదేశ్ ఎన్జీరంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ ద్వారా ఆరుగురు సభ్యులకు పైలట్ కో పైలట్ ట్రైనింగ్ ను గుంటూరు లాం ఫామ్ నందు ట్రైనింగు డి ఆర్ డి ఎ వారు ఇవ్వడం జరిగిందన్నారు.

ఈ డోన్లు ఉపయోగించి రైతుల పొలాలలో పిచికారి చేసి ఉపాధి పొందే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా రైతులకు వ్యవసాయ ఖర్చులు తగ్గించడానికి స్ప్రేర్ చేయడం అవగాహన కల్పించడం ప్రభుత్వం సంకల్పించింది జిల్లాలో ఉన్న ఆరు డోన్సులు వినియోగంలోనికి తీసుకురావడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ట్రైనింగ్ అయినవారికి డ్రోన్లు ద్వారా పనిని కల్పించడం జరుగుతుందని అన్నారు.

ఇంకా కొంతమందిని ట్రైనింగ్‌కి పంపటం జరుగుతుందని ఆమె అన్నారు. ఫెర్టిలైజర్స్ మందులను మనుషుల ద్వారా పిచికారి చేయడం వలన అనేకమైన ఆరోగ్య సమస్యలు సమయం వృధా కావటం ఖర్చుతో కూడిన పని అవుతుందని అన్నారు. డ్రోన్లు ద్వారా ఉపయోగిస్తే ఖర్చు తగ్గి రైతులకు లాభసాటిగా ఉంటుందని ఖర్చు కూడా తగ్గుతుందని అన్నారు.ఈవిధానమును అందుబాటులోకి తీసుకురావడంలో వ్యవసాయశాఖ పిడి డిఆర్‌డిఏ ద్వారా ట్రైనింగ్‌కి పంపడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వర్లు, పి డిఆర్‌డిఏ ఎంఎస్‌ఎస్ వేణుగోపాల్, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు కె.శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో భారతీయ జనతా పార్టీ ముందంజ



పెదవేగి మేజర్‌న్యూస్ :సభ్యత్వ నమోదులో భారతీయ జనతా పార్టీ మిగిలిన పార్టీలకంటే ముందు వరుసలో ఉందని బిజెపి జిల్లాఅధ్యక్షులు సిహెచ్ విక్రమ్ కిషోర్ అన్నారు. సభ్యత్వ నమోదు లో భాగంగా శుక్రవారం పెదవేగి మండలంలో బిజెపి నాయకులు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న పరిపాలన పట్ల, ఆయన చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలు ఆకర్షితులై బిజెపిలో అధిక సంఖ్యలో సభ్యత్వం తీసుకుంటున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సిహెచ్ విక్రమ్ కిషోర్, జిల్లా సభ్యత్వ నమోదు ప్రముఖ్ శరణాల మాలతీ రాణి, దెందులూరు నియోజకవర్గం సభ్యత్వ నమోదు ప్రముఖ్ ఉండవల్లి వెంకట్రావు, ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ కట్నేని కృష్ణ ప్రసాద్, నాయకులు దానం రమణ తదితరులు పాల్గొన్నారు.

## కరగట్టును కరుణించవయ్యా... గణపయ్య

నేడు గొప్ప అఖండ అన్న సమారాధన



**కైకలూరు,మేజర్ న్యూస్:** కరగట్టును కరుణించవయ్యా గణపయ్య అంటూ భక్తులు పూజలు చేస్తున్నారు. కైకలూరు పట్టణంలోని వైయస్సార్ నగర్ కరగట్టు నందు నిర్వహిస్తున్న శ్రీ ఆది వినాయక స్వామివారి 15వ వార్షిక చవితి మహోత్సవములు నవరాత్రుల పూజలు కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా చేసారు. వినాయక చవితి మొదలుకుని ప్రత్యేక పూజలతో పాటు కోలాట ప్రదర్శన, కూచిపూడి భరతనాట్య ప్రదర్శన,మ్యాజిక్‌షో, వినోద భరితమైన సినిమాలు, ఆటల పోటీలు జరిపారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా శ్రీ ఆది వినాయక స్వామి వారి వార్షిక చవితి మహోత్సవములు ఘనంగా నిర్వహించి దాతల సహకారంతో అన్నదానం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా నేడు అనగా ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు అఖండ అన్న సమారాధన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున భక్తులందరూ విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా కమిటీ సభ్యులు కోరారు.

## దివ్యాంగురాలుపై దాడి.. పోలీసులకు ఫిర్యాదు




**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని మల్లవరం పెదలంక గ్రామంలోనియోజకవర్గ మదర్ థెరిస్సా దివ్యాంగుల సంక్షేమ సంఘం సభ్యురాలుపై అదే గ్రామానికి చెందిన పలువురు దాడి చేశారని రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుసుమ విజయ రత్నం కుమార్తెకుసుమ విజయ నిర్మల జీవనోపాధి నిమిత్తం బుధవారం రాత్రి సుమారు 10.30 నిమిషాలకు లేసు అల్లికచేస్తున్న సమయంలో తోట చంద్ర శేకర్, తోట చిట్టిబాబు, తోట నాగేశ్వర రావు, వేగి నరసింహులు అనే వీరి నలుగురు కలిసి ఇంటికి వచ్చి ఆమె అక్కకుమారుడు గొట్టుముక్కల జర్మెన్ రాజు ఎక్కడ అని దుర్బాషలాడగా ఎందుకు అలా అంటున్నారు అని ఆమె వారించగా నీకు చెప్పేది ఎమిటి కుంటి లంజ సంఘం అంటూ నలుగురిని వేసుకుని తిరుగుతున్నావు సంఘం వాళ్ళు వచ్చి ఏమైనా పీకుతారా అని తోట చిట్టిబాబు,తోట చంద్ర శేకర్ దుర్బాషలాడారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఆమె వారిని వారించగా అక్కడే ఉన్న తోట నాగేశ్వర రావు ఆమె కూర్చున్న వీల్ చైర్ నుండి క్రిందికి లాగి ప్రక్కనే ఉన్న పైప్ రాడ్ తీసుకుని విచక్షణా రహితంగా కొట్టాడని, ఆమె దెబ్బలకు తాళలేక కేకలు వెయ్యగా ఎదురు ఇంటిలో నివసిస్తున్న దిడ్ల యోహాను వచ్చి వారిని వారించి ఆమెను కాపాడినట్లు తెలిపారు.నరసాపురం నియోజకవర్గ మదర్ థెరిస్సా దివ్యాంగుల సంఘ సభ్యురాలు అయిన కుసుమ విజయ నిర్మల ను శారీరిక వైకల్యాన్ని అవహేళన చేస్తూ అదేవిధంగా యావత్ సంగాన్ని కుడా కించరిచారు కాబట్టి వికలాంగుల చట్టం2016 ప్రకారం దాడి చేసిన వారిపై కటిన చర్యలు తెలుసుకోవాలని వారు కోరారు.

# మానసిక ప్రశాంతకు లోక్ అదాలత్ దోహదం



**న్యాయ విజ్ఞాన సదస్సులో డిఎల్ఎస్ఎ కె.రత్నప్రసాద్ వెల్లడి**

**ఏలూరు,మేజర్‌న్యూస్:**సామరస్యధోరణిలో సమస్యలను పరిష్కరించుకొని మానసిక ప్రశాంతతో జీవించడానికి జాతీయ లోక్ అధాలత్ ఎంతగానో దోహదపడుతుందని జిల్లాన్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక జిల్లాకోర్టులోని న్యాయ సేవాసదన్ భవనంలో జాతీయ లోక్ అధాలత్ కార్యక్రమానికి ముందు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది.ఈ సదస్సును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ ఇతర న్యాయమూర్తులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ లోక్ అధాలత్ కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లా కోర్టులో జాతీయ లోక్ అధాలత్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనుకోకుండా పరిస్థితుల ప్రభావం వల్ల కోర్టు కేసుల్లో ఉన్న కక్షిదారులు కేసుల నుండి విముక్తి పొంది సంతోషంతో జీవించడానికి జాతీయ లోక్ అధాలత్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.అలాగే ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఐ. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేయకుండా లోక్ అధాలత్ ద్వారా కేసుల నుండి విముక్తి పొందాలని అన్నారు.అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కె.కె.వి బుల్లి కృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరం నిర్వహించిన రెండవ జాతీయ లోక్ అధాలత్ లో కేసుల రాజీ పరిష్కారంలో ఏలూరు జిల్లా రాష్ట్రంలోనే 5వ స్థానం సాధించిందని ఈ రోజు జరుగుతున్న జాతీయ లోక్ అధాలత్ లో దీనికంటే ఇంకా ముందుస్థానం సాధించాలని అన్నారు.బార్ అసోషియేషన్ అధ్యక్షులు కోనే సీతారాం మాట్లాడుతూ రాజీ పడటం అంటే ప్రశాంతతను కొనితెచ్చుకొనుటయే నన్నారు. లోక్ అధాలత్ లో ఇరుపార్టీల వారు రాజీ పడటం వల్ల ఇద్దరూ గెలిచినట్టేనని తెలిపారు. ప్రభుత్వ న్యాయవాది బి.జె రెడ్డి మాట్లాడుతూ జాతీయ లోక్ అధాలత్ కేసుల పరిష్కారంలో జిల్లా మొదటిస్థానంసాధించాలని అన్నారు. న్యాయవాది టి.సుబ్బారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కక్షిదారులు వినియోగించుకోవాలని 1995 లో జాతీయ లోక్ అధాలత్ ఏర్పాటుచేసి అనేక కేసులు రాజీ చేసి కేసుల నుండి విముక్తి పొందుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎస్. వాసుదేవ్, స్పెషల్ జడ్జి ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ యం.డి.అబుతాలిబ్ పర్వీజ్ షేక్,సిఐ డిసిఆర్బి సుబ్బారావు, న్యాయవాదులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విస్తరణాధికారుల సంఘం బలోపేతానికి సహకరించాలి





భీమడోలు,మేజర్‌న్యూస్:వ్యవసాయ బహుళ ప్రయోజన విస్తరణాధికారుల సంఘం బలోపేతానికి సహకరించాలని, సంఘ రాష్ట్ర అధ్యక్షులు బసవరాజు కోరారు. భీమడోలు లోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో శనివారం సంఘ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఇదే క్రమంలో జిల్లా నూతన కమిటీ ఎన్నికలను చేపట్టారు. పరిశీలకులుగా రాష్ట్ర అధ్యక్షులు తో పాటు సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తమ రెడ్డి,ఫణి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ అధ్యక్షులుగా భీమడోలు కు చెందిన గణపవరపు ఫణి కుమార్, అసోసియేట్ కార్యదర్శిగా పి.అజయ్, సంయుక్త కార్యదర్శులుగా సురేష్, భరత్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా ప్రసన్న కుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని పరిశీలకులు తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ, సంఘాన్ని బలోపేతం చేసేందుకు, సంఘం ద్వారా చేపట్టే కార్యక్రమాలు తెలియజేసేందుకు తన కార్యవర్గం రాష్ట్ర పర్యటన చేస్తుందని తెలిపారు. దీనిలో భాగంగా భీమడోలు చేపట్టిన సభ్యత నమోదు కార్యక్రమానికి మంచి స్పందన లభించిందన్నారు. సమస్యల పరిష్కారానికి సభ్యులందరూ ఐకమత్యంతో రాష్ట్ర కార్యవర్గానికి అండగా నిలవాలని కోరారు. రాష్ట్ర కమిటీ నిర్ణయాలను అమలు చేయాలని సూచించారు. ఇక బదిలీల విషయమే ఎవరికి ఇబ్బంది లేని విధంగా వాటిని చేపట్టేందుకు మంత్రులు,అధికారులతో మాట్లాడతామని వారు హామీ ఇచ్చారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 134. కేసులు పరిష్కారం




**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** స్థానిక కోర్ట్ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 134 కేసులు పరిష్కరించినట్లు నర్సాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,10వ అదనపు జిల్లా జడ్జి పి. విజయ దుర్గ తెలిపారు. ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రభావం, వల్లనే అయా కోర్టులలో పెండింగ్ లో ఉన్న కేసులు రాజీ చేయడం జరిగిందన్నారు.మోటార్ వాహన ప్రమాద భీమా కేసులు ఇంతకుముందులా ఏలూరు జిల్లా కోర్ట్ కి వెళ్లకుండా ఇక్కడ నుండే మైక్రోసాఫ్ట్ టీమ్ యాప్ ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులతో మాట్లాడి రాజీ చేసుకోవడం విశేషం. ప్యానల్ లాయర్స్ పారా లీగల్ వాలంటీర్లు, మీడియా సహకరించడం వల్లనే ఈ సారి ఎక్కువ కేసులు రాజీ చేసినట్లు తెలిపారు.ఈఅదాలత్‌లో సివిల్ 28, ఎం.వి.ఒ.పి 4, కుటుంబ తగాదాలు.3, నర్సాపురం టౌన్, రూరల్, మొగల్తూరు, యలమంచిలి పోలీస్ స్టేషన్ లకు సంభందించిన క్రిమినల్ కేసులు – 80,చెక్ బౌన్స్ కేసులు –10బిఎస్ఎన్ఎల్ –3 కేసులు,బరోడా బ్యాంక్ కేసులు..6. మొత్తం 134 కేసులను ఉభయ పార్టీల కోరిక మేరకు రాజి చేసినట్లు 10వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి. విజయ దుర్గ పత్రికలకు తెలిపారు.ఈ జాతీయలోక్ అదాలత్‌ను 4బెంచ్‌లుగా ఏర్పాటుచేశారు. బెంచ్ అధికారులుగా న్యాయమూర్తులు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) జి. గంగరాజు, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఆర్. వరలక్ష్మి, 1వ అ.సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె. శ్రీనివాస్ ,సభ్యులుగా కె.దుర్గా భవాని, వి.నాగేశ్వర రావు, ఐ. జాన్ కేనడి, డి.సుభాష్ బాబు,బెంచ్ సభ్యులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు ,సీనియర్, జూనియర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## సిబ్బందికి సకాలంలో పనిముట్లు అందించాలి

**కమీషనర్ ఎం.అంజయ్య**



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పనిముట్లు, ఆరోగ్య పరిరక్షణకు అవవ సరమైన వస్తువులను సకాలంలో అందజేయాలని మున్సిపల్ కమిషనర్ యం అంజయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కార్మికులకు ఇస్తున్న పనిముట్లను(చీపుర్లు, హాండ్ గల్స్, బాలే,పార, పాదరక్షలు, కొడవలి, మాస్క, పూడికతీతకు అవసరమయే బొంగు రేకులు, ఫాగింగ్ మిషన్ మరికొన్ని పనిముట్లులను నాణ్యతను పరిశీలించారు. అనంతరం కొని ప్రదేశాలలో జంగిల్ క్లియరెన్స్ చేయించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సానిటరి ఇన్స్పెక్టర్ ప్రభాకర్, కిషోర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సూర్య కళాశాలలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీ సూర్య జూనియర్ కళాశాలలో టీచర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసాపురం ఆర్డీవో శ్రీ అచ్యుత్ అంబరీష్ తణుకు ప్రగతికళాశాల కరెస్పాండంట్ రాజా, ఆది కవి నన్నయ్య విశ్వవిద్యాలయం తెలుగు ఆచార్యులు టి. సత్యనారాయణ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వ్యక్తిగత కార్యదర్శి పేరాల మోహన్ లు హాజరయ్యారు.

ఈ సందర్బంగా ఆర్డీవో అచ్యుతఅంబరీష్ మాట్లాడుతూ " విద్యార్థులు మొబైల్ ఫోన్ వాడకాన్ని తగ్గించాలని, ఆ సమయాన్ని విద్యకు కేటాయించి, ఉన్నత లక్ష్యం చేరాలని" సూచించారు.ప్రగతి కళాశాల కరెస్పాండంట్ రాజా మాట్లాడుతూ " ప్రతి ఉదయం అమ్మ పాదాలకు నమస్కరించడం, తల్లిదండ్రులను గౌరవించడం చేసిన, ఏ విద్యార్థి జీవితంలో ఓడిపోయినట్టు తాను చూడలేదని అన్నారు.తెలుగు ఆచార్యులు టి.సత్యనారాయణ,పేరాల మోహన్ తదితరులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ అలవర్చుకోవాలని, ఎక్కువ సమయం చదువుకు కేటాయించాలన్నారు.

2023–24 విద్యా సంవత్సరంలో శ్రీ సూర్య కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను వీరి సమక్షంలో ప్రత్యేకంగా సన్మానించారు. కళాశాల అధ్యాపకులను, మేనేజ్మెంట్ విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ ,డాక్టర్ ఏ ఆర్ ఎస్ కుమార్, డాక్టర్ ఫాజిల్ , డాక్టర్ జానకి రామ్, డాక్టర్ ఆర్. సతీష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యు. లక్ష్మీ కాంత్, డిగ్రీ ప్రిన్సిపల్ పి.పుల్లారావు , డిగ్రీ అకడమిక్ ప్రిన్సిపాల్ టి.కృష్ణ గుప్తా, అకడమిక్ అడ్వైసర్ బోయి రామచంద్రారెడ్డి , కదలి త్రిమూర్తులు ,బి.రాజేంద్ర ప్రసాద్ ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రశాంతమైన జీవనాన్ని అందించటమే ధ్యేయం

**– ఎమ్మెల్యే చింతమనేని**



**పెదవేగి,మేజర్‌న్యూస్:**అన్యాయాలు అక్రమాలు చేస్తూ, ప్రశ్నించిన బాధితుల మీదే తప్పుడు కేసులు పెట్టి వేధించిన వైసిపి నాయకులు, వారికి సహకరించిన ఆనాటి అధికారులు నేడు ప్రజల ముందు చరిత్ర హీనులుగా మిగిలిపోయారని, ప్రజల శాంతియుత జీవనానికి భగ్నం కలిగిస్తూ ,శాంతి భద్రతల విషయంలో ఎవరైనా ఆటంకం కలిగిస్తే ఉపేక్షించవద్దని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.ఇటీవల పెదవేగి సర్కిల్ నూతన సర్కిల్ ఇన్స్ పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కే వెంకటేశ్వరరావు శనివారం ఉదయం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.అనంతరం పలువురు కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దృష్టికి తీసుకురాగా సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కృష్ణా జిల్లాకు చెందిన పలువురు రైతులు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నీ కలిసి ఇటీవల వచ్చిన వరదల వల్ల పెదపాడు మండలంలోని తమ పంట పొలాలు నీట మునిగి నష్ట పోయామని, ప్రభుత్వ నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు.ఈ సందర్భంగా చింతమనేని మాట్లాడుతూ గత వైసిపి 5ఏళ్ల పాలనలో దెందులూరు నియోజకవర్గంలో యధేచ్ఛగా వైసిపి నాయకులు అన్యాయాలు, అక్రమాలు, దాడులు చేస్తూ ప్రశ్నించినందుకు ఎంతో మంది బాధితుల మీదే తిరిగి తప్పుడు కేసులు పెట్టి వేధించారని, అటువంటి రాక్షస నాయకులకు ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పారని అన్నారు. అటువంటి వైసిపి నాయకుల అక్రమాలకు అండగా నిలిచిన పోలీసులు కూడా నేడు శాఖాపరమైన విచారణ ఎదుర్కొని ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దెందులూరు నియోజకవర్గ పరిధిలో ఎక్కడ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా, ప్రజల శాంతి భద్రతలకు ఎవరు విఘాతం కలిగించిన ఉపేక్షించబోమని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. అదే విధంగా వరదల వల్ల పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ క్షీరపుర అన్నదాన సమాజం పుస్తకాల పంపిణీ



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** శ్రీ క్షీరపుర అన్నదాన సమాజం వారిచే శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు 279 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, వంద మందికి ఏక రూప దుస్తులు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పూర్వం ఆర్యవైశ్యులు అనేక సత్రాలను నిర్మించి పేద విద్యార్థులకు భోజన వసతి పుస్తకాల పంపిణీ వంటి కార్యక్రమాలు చేయడం ఆనందదాయకం అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బంగారు ఉషారాణి, అన్నదాన సమాజం కార్యనిర్వాహణాధికారి ఆదిమూలం వెంకట సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపల్, తదితర నాయకులు పాల్గొన్నారు,

## ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పరామర్శ

**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** ఆలమూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తేతలి వెంకటరామారెడ్డి సతీమణి నాగమణి ఇటీవల మరణించడంతో కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ శనివారం మధ్యాహ్నం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు కర్రీ అయ్యప్ప రెడ్డి మాజీ ఉప సర్పంచ్ కదలి ఏడుకొండలు పేరెంట్స్ కమిటీ చైర్మన్ పడాల నర్సిరెడ్డి, కార్యదర్శి సుధారాణి,గణపతినీడి రామమోహన్(రాంబాబు) పాల్గొన్నారు.

# 12 ఎకరాల భూమిలో క్రికెట్ స్టేడియం అభివృద్ధికి చర్యలు

## స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** నిట్ కాలేజీ పక్కన ఉన్న సుమారు 12 ఎకరాల భూమిలో క్రికెట్ స్టేడియం అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తాడేపల్లిగూడెం నిట్ కళాశాలకు ఆనుకుని ఉన్న మైదానాన్ని స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు.ఈ భూమికి సంబంధించిన భూమి వివరాలను స్థానిక తహసిల్దారు జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంలో స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతూ భూమిని అప్పగిస్తే దాతలు సహకారంతో క్రికెట్ స్టేడియం అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని తెలిపారు.అనంతరం 32వ వార్డులోని సిమ్మింగ్ పూల్‌ను పరిశీలిం చారు.క్రికెట్ స్టేడియం భూమి పరిశీలన సందర్భంలో స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, తహసీల్దార్ సునీల్, తదితరులు ఉన్నారు.

# అగిరిపల్లి ఎస్ఐగా శుభ శేఖర్ పదవి బాధ్యతలు స్వీకారం



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** ప్రభుత్వసాధారణ బదిలిలో భాగంలో అగిరిపల్లి నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా శుభ శేఖర్ శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు.
ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను మండల ప్రజలందరూ తప్పక పాటించాలని, ప్రజలకు ఎల్లవేళ్ల అందుబాటులో వుంటానని తెలిపారు.

# కుట్రపూరితంగా ఆటోనగర్ కమిటీపై అవాస్తవాలు ప్రచారం

## – ఆటోనగర్ అధ్యక్షులు అరుణతార నాగేశ్వరరావు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఆటోనగర్ అసోసియేషన్ ఆఫీస్ నందు ఏలూరు ఆటోమొబైల్ మెకానిక్స్అసోసియేషన్‌సభ్యులువిలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు అరుణతార నాగేశ్వరరావు మాట్లాడుతూ కొంతమంది కుట్రపూరితంగా, దురుద్దేశంగా అసోసియేషన్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని,వాటిని తీవ్రంగా ఖండిస్తూ నిజాలను సభ్యులకు,ప్రజలకు తెలియజేస్తున్నా మన్నారు. ఆటోనగర్లో గత కొంతకాలంగా దొంగతనాలు జరుగుతున్నా యని ఒక దొంగతనంలో మరకాల దినేష్ అనే వ్యక్తి దొంగిలించిన వస్తువులతో పట్టుబడగా,అతని తండ్రి మరకాల మురళి అసోసియేషన్ ను ఆశ్రయించి తన కొడుకు తాగిన మైకంలో తప్పు చేశాడని తనని క్షమించి వదిలి వేయమని కోరాడని తెలిపారు.అతనిని పోలీసులకు అప్పగిస్తే తన పరువు,తన కుటుంబం పరువు పోతుందని, దొంగిలించిన వస్తువుల సొమ్ము తాను చెల్లిస్తామని ప్రాధేయపడడంతో, వస్తువులు యజమానులతో మాట్లాడి వారిని ఒప్పించి దినేష్ పై పోలీసు కేసు లేకుండా మరకాలమురళికి సహాయం చేశామని గుర్తు చేశారు.ఆగస్టు 19వ తేదీ ఆటోనగర్ ఏబిట్‌లోని మంతెన వెంకటేశ్వర రావు షెడ్డు నందు విజయవాడ నుండి కొనుగోలు చేసి తీసుకువచ్చిన లారీ డిస్కులు దొంగలించబడ్డాయి. వాటిని ఎవరు దొంగిలించారు అని విచారించగా అల్లూరి సీతారామరాజు స్టేడియం వద్ద గల పాత ఇనుప సామాను అమ్మే వలీ దగ్గర దొరికినవి.
వాటిని ఎవరు అమ్మారని యజమానులు ప్రశ్నించగా ఆటోనగర్ నుండి



ఇద్దరు పెయింటర్లు టాటా ఇండిగో సిల్వర్ కలర్ కారులో తీసుకువచ్చి తనకు అమ్మారని చెప్పడంతో, వారు ఆటోనగర్‌లో విచారించగా మరకాల మురళి రెండవ కుమారుడు,గతంలో దొంగతనాలు చేసిన మరకాల దినేష్ ఈ దొంగతనం చేసినట్లుగా అతని వద్ద వస్తువులు కొన్న వలి గుర్తించాడు. నాకు ఈ సమాచారం తెలిసి వెంకటేశ్వరరావు షెడ్డు వద్దకు వెళ్ళేటప్పటికి, దొంగతనం చేసిన దినేష్ ను అక్కడున్న కొంతమంది ఇంకా ఏమేమి దొంగతనం చేశావో చెప్పమని ఫ్యాన్ బెల్టుతో కొట్టబోతుంటే నేను వారిని ఆగమని గద్దించి, అక్కడే ఉన్న మరకాల దినేష్ అన్న మరకాల మహేష్ ని ఇతను ఇంకా దొంగతనాలు మానలేదా అని ప్రశ్నించాను.
ఇంతలో అక్కడికి చేరుకున్న మరకాల దినేష్ తండ్రి మరకాల మురళి జరిగిన తప్పును మన్నించమని దానికి సంబంధించిన వస్తువుల డబ్బులు కడతానని ప్రాధేయపడ్డాడని, దొంగతనం చేసినట్లుగా దినేష్ ఒప్పుకున్నాడు,అతని తండ్రి మురళి సొమ్ము కడతానని అంటున్నాడు కనుక అప్పటికే సమయం మూడు గంటలు దాటిపోవడంతో భోజనం చేసిన తర్వాత మాట్లాడుదాము అందరూ వెళ్లిపోండి అని పంపించివేశాను. సాయంత్రం తిరిగి ఆటోనగర్ వెళ్లేటప్పటికీ మరకాల దినేష్ ముఖమంతా రక్త గాయాలతో,కట్టుతో ఉండడం చూసి మరకాల మహేష్ ని ఇతనికి ఈ దెబ్బలు ఎలా తగిలాయి అని అడుగుగా మా నాన్న, నేను, మా తమ్ముడు కలిసి కొట్టామని, అతని వల్ల మా పరువు పోయిందని,మమ్మల్ని ఆటోనగర్‌లో తల ఎత్తుకొనివ్వకుండా చేస్తున్నాడని కోపంతో మేమే కొట్టామండీ అని చెప్పారు.
ఇది జరిగిన మరుసటి రోజు 22వ తేదీ ఆటోనగర్‌లో గతంలో పదవులు కోల్పోయి, తిరిగి ఎలా అయినా అధికారం కావాలని తాపత్రయపడే కొంతమంది వ్యక్తుల ప్రోత్సాహంతో,ప్రోద్బలంతో మరకాల మురళి అతని కుమారుడితో ప్రభుత్వ ఆసుపత్రిలో ఎస్సీ,ఎస్టీ కేసును నాపైన, మరో కొంతమంది పైన పెట్టించారు.జరిగిన విషయాలకు సంబంధించి దినేష్ మీద దాడి చేయడానికి గాని,నిన్న వాళ్లు ప్రెస్ మీట్ లో చెప్పినట్లుగా వారి దగ్గర నుండి పది లక్షలు అడిగినట్లుగా గాని చెబుతున్న విషయాలు పూర్తిగా అవాస్తవాలన్నారు.ఈ సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి అడపా సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కర్రి ఈశ్వరరావు కమిటీ సభ్యులు సయ్యద్ చోటే, గుమ్మళ్ళ వెంకట సూర్యనారాయణ,సభ్యులు ఉప్పులూరి హేమ శంకర్ మాజీ ఉపాధ్యక్షులు పల్లా అప్పారావు,మాజీ కమిటీ సభ్యులు లావేటి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో 25 కేసులు పరిష్కారం



భీమడోలు,మేజర్‌న్యూస్: భీమడోలు కోర్టు వేదికగా శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా భీమడోలు సర్కిల్ పరిధిలోని 25 కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కారమయ్యాయని భీమడోలు బార్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. భీమడోలు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఇంచార్జి బండి రచన ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించినట్టు చెప్పారు. కార్యక్రమంలో సభ్యులు లోక్ అదాలత్ సభ్యులు కాలి గంగరాజు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి గంగాధర్ పాల్గొన్నారు. వీరితోపాటు భీమడోలు బార్‌అసోసియేషన్ అధ్యక్షులు కాలి నాగేశ్వరరావు, కోశాధికారి ఇంజేటి విజయ అచ్యుతం, సిరిగినీడి గోపి, పిబాలరాజు కార్యక్రమంలో పాల్గొని, నిర్వహణకు సహకరించారు.

# క్షీరా రామ దేవస్థానానికి ఎలక్ట్రికల్ వస్తువులు వితరణ



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానమునకు చెందిన గోశాలకు గణేష్ ఎలక్ట్రికల్స్ ప్లంబింగ్ అండ్ శానిటరీ అధినేత భరత్ ప్రజాపతి పాలకొల్లు వారు సుమారు 25 వేల రూపాయలు విలువగల ఎలక్ట్రికల్ సామాగ్రి అందజేశారు, ఆరు సీలింగ్ ఫ్యాన్లు ఆరు ట్యూబ్ లైట్లు , మెర్కురి బల్బులుతో వైరింగ్ చేయించారు, వీరికి ఆలయ కార్య నిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు సత్కరించి , స్వామివారి చిత్రపటాన్ని వారికి అందజేశారు,

# సిపిఎం అగ్రనేత ఏచూరి మృతికి ఎన్జీవో నేతల సంతాపం

**ఏలూరు, మేజర్ న్యూస్:** సీపీఎం సీనియర్ నాయకులు, కమ్యూనిస్ట్ దిగ్గజం సీతారాం ఏచూరి మరణము యావత్తు వర్కింగ్ క్లాస్ కి,అసంఘటిత కార్మిక వర్గానికి తీరని లోటని,ఏచూరి అందించిన సేవలు చిరస్మరణీయమని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎన్జీవోల సంఘం అధ్యక్షులు చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు రామారావు పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి దేశ రాజధాని జేఎన్యూలోస్టూడెంట్ యూనియన్ నాయకుని నుంచి సీపీఎం పార్టీలో అనేక కీలక పదవులు చేసి,అత్యంత కీలకమైన ప్రధాన కార్యదర్శి పదవిని చేపట్టి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న మేధావి సీతారాం ఏచూరి అని పేర్కొన్నారు. ప్రజల తరపున కమ్యూనిస్ట్ నాయకుడిగా ఎనలేని సేవలందించారని, భారత దేశం ఒక ఉత్తమ లక్షణాలు,సేవ, పోరాట పటిమ కల్గిన నాయకుడిని కోల్పాయిందని వారు పేర్కొన్నారు.ఏచూరి మృతి పట్ల చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు రామారావు తీవ్ర సంతాపం తెలిపారు.

# కొత్త పేటలో అఖండ అన్న సమారాధన




**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక దాసరి ఎర్రయ్య వీధిలో శ్రీ లక్ష్మీ గణపతి మహోత్సవాల సందర్భంగా కమిటీ ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం 3వేల మంది భక్తులకు అఖండ అన్న సమారాధన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వస్తురూపేనా,ధన రూపేనా, కాయగూరలు,బియ్యం, కిరాణా సామాను ఇచ్చి సహకరించిన ప్రతి భక్తునికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎక్సైజ్ శాఖ ఏకీకరణ శుభ పరిణామం : సీఐ శ్రీనివాస రావు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్** ఎక్సైజ్ శాఖ ను ఏకీకరణ చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎక్సైజ్ ఉద్యోగులకు శుభ పరిణా మం అని తాడేపల్లిగూడెం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఎక్సైజ్ శాఖలో ఉద్యోగు లను 70 శాతం మందిని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరోకు కేటాయిస్తూ చేసిన ఉత్తర్వులు వల్ల, అనేక సమస్యలు వచ్చాయని ఆయన అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరోకు కేటాయించిన ఉద్యోగులందరినీ ఎక్సైజ్ శాఖకు ఏకీకరణ చేస్తూ జీవో విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటాలకు తాడేపల్లిగూడెం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద పాలాభిషేకం పూలాభిషేకం చేశారు. అంతకుముందు తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ నివాసంలో ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం త్వరలో తీసుకున్న మద్యంపాలసీ లకు ఈ నిర్ణయం చాలా ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ లక్ష్మి , సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి మండలాలలోనూ పశువైద్య శిబిరాలు ఏర్పాటు



**రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలు పార్థసారథి**

**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** జిల్లాలో ప్రతి మండలాలలోనూ పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సమాచార పౌర సంబంధాలు గృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశిం చారు. ఆగిరిపల్లి మండలం సీతారామపురం గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరన్ని మంత్రి పరిశీలించి, గొర్రెలు, మేకల దాణాను వాటి పెంపకందారులకు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి పార్ధసారధి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వరదల కారణంగా పశువులకు ఎటువంటి అంటూ అంటు వ్యాధులు సోకకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి మండలంలోనూ ప్రత్యేక పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, పశువులకు చికిత్స అందించాలన్నారు. గొర్రెలు మేకలకు నట్టల మందులు, పశు వులకు వాక్సినేషన్ అందించాలన్నారు.

భారీ వర్షాలు వరదల కారణంగా నష్టపోయినవారిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. వరదలలో పశువులను కోల్పోయినవారికీ నిబంధనలనుఅనుసరించి బీమా అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.బీమా పొందేందుకు అవసరమైన విధానాన్ని వారికి తెలియజేయాలని మంత్రిపార్ధసారథి పశు సంవర్ధక శాఖా అధికారులను ఆదేశించారు. అనంతరం పశువైద్య శిబిరంలో పశువులకు అందిస్తున్న వైద్యసేవలను మంత్రి పరిశీలించారు.కార్యక్రమంలో బొద్దనపల్లి గ్రామసర్పంచ్ నక్కన బోయిన వేణు,కొత్త ఈదర గ్రామ సర్పంచ్ బి.రాజ గోపాల్,పశు సంవర్ధక శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం, డిప్యూటీ సీఎం, ఎక్సైజ్ మంత్రి చిత్ర పటాలకు పాలాభిషేకం



**భీమవరం, మేజర్ న్యూస్ :** సెబ్ రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ భీమవరం స్టేషన్లో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కెవిఎన్ ప్రభు కుమార్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు.ఇదంతా తమ శాఖ అదృష్టం అన్నారు. సెబ్ రద్దు కోరుతూ తమ శాఖ అధికారులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసి కోరడం జరిగిందన్నారు. ఆయన తండ్రి కొణిదెల వెంకట్రావు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ గా పనిచేశారని,ఆయన మా కుటుంబ సభ్యులేనని ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి గా పవన్ కళ్యాణ్ తమ అదృష్టమని సెబ్ రద్దును కోరడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తానని ఆయన ఇచ్చిన హామీ ఇంత త్వరగా నెరవేరడంతో డిపార్ట్మెంట్ సంతోషంగా ఉందన్నారు. గతంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా పనిచేసిన కొల్లు రవీంద్ర ఇప్పుడు రెండోసారి ఆశాఖకు మంత్రి కావడం తమ అదృష్టం అన్నారు. తమ శాఖ కమిషనర్ గా పనిచేసిన ముఖేష్ కుమార్ మీనా ఇప్పుడు ప్రిన్సిపల్ సెక్రెటరీగా ఉండటం అదృష్టం అన్నారు. ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్ ఫైల్స్ వేగవంతంగా నడిపి సెబ్ రద్దుకు ఎంతో సహకారం అందించారని కృతజ్ఞతలు తెలిపారు.

# పోగొట్టుకున్న రూ.2లక్షలు రికవరీ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు ఎదుటి వారి ఆశను ఆసరా చేసుకుని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని మక్కువ కలిగినటువంటి యువతను ఆకర్షిస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతూ న్నారు.జంగారెడ్డిగూడెంకి చెందిన ఒక మహిళ నుండి 90 వేల రూపాయలు, ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఒక వ్యక్తి నుండి1 లక్ష 10 వేలు మొత్తం 2 లక్షల రూపాయలను సైబర్ నేరగాళు ఆన్లైన్ ద్వారా దొంగిలించబడినటువంటి డబ్బును రికవరీ చేసిన ఏలూరు సైబర్ సెల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వారి సిబ్బంది.

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఒక మహిళ సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ఆన్లైన్ ఇన్వెస్ట్మెంట్ అనే అడ్వర్టైజ్మెంట్ ను చూసి తనకు ఎక్కువ వడ్డీ వస్తుందని ఆశ చూపించిన వారి మాటలు నమ్మి 90 వేల రూపాయలను పోగొట్టుకున్న విషయం పై సైబర్ క్రైమ్ 1930 కి ఫిర్యాదు ఇచ్చింది.ఆ రిపోర్టు పై ఏలూరు జిల్లా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది దర్యాప్తును ప్రారంభించారు.ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌కి సంబంధించిన మరొక వ్యక్తి సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ఆన్లైన్ ఇన్వెస్ట్మెంట్ అనే అడ్వర్టైజ్మెంట్ ను చూసి తనకు ఎక్కువ వడ్డీ వస్తుందని ఆశ చూపించిన వారి మాటలు నమ్మి 1 లక్ష 10 వేల రూపాయలను పోగొట్టుకున్న విషయం పై సైబర్ క్రైమ్ 1930కి ఇచ్చిన రిపోర్టు పై ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరు జిల్లా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మధు వెంకట రాజ, వారి సిబ్బందిపై రెండు కేసులలో దర్యాప్తును చేసి ఇద్దరూ పోగొట్టుకున్న మొత్తం 2 లక్షల రూపాయలు రికవరీ చేశారు.ఈనేపథ్యంలో డబ్బును పోగొట్టుకున్నటు వంటి వారు పోలీసు వారు చేసిన సహాయానికి కృతజ్ఞతలను తెలియచేశారు.

# సెయింట్ థెరిసా కళాశాలలో ఎక్స్టెన్షన్ ప్రోగ్రాం



**ఏలూరు, మేజర్ న్యూస్:** సాధారణంగా లభించే జ్ఞానం కన్నా ఒక విషయంపై లోతైన అవగాహన కలిగించడమే నాలెడ్జ్ ఎక్స్టెన్షన్ ప్రోగ్రాం ఉద్దేశ్యం అన్నారు డాక్టర్ ఏనిర్మల జోత్స్న. స్థానిక సెయింట్ థెరిసా మహిళా స్వయంప్రతిపత్తి కళాశాలలో బీఎస్సీ మూడవ సంవత్సరం ఫిజిక్స్ విద్యార్థినులు నిర్వహించిన నాలెడ్జ్ ఎక్స్టెన్షన్ ప్రోగ్రాంలో ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ ఏ. నిర్మల జోత్స్న ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ కళాశాలలో గత పది సంవత్సరాలుగా ఈ విధమైన కార్యక్రమాలు యాజమాన్యం వారి ప్రోత్సాహంతో నడుస్తున్నాయని తెలియజేశారు. ఎలక్ట్రానిక్ సెన్సార్ వేడి, కాంతి, ధ్వని,కదలిక వంటి ఉద్దీపనలను విద్యుత్ సంకేతాలుగా మారుస్తుంది.

ఈ సంకేతాలు సంబంధిత పరికరాలకు చేరుకుని అవసరానుగుణంగా పనిచేస్తాయి.మన దైనందిన జీవితంలో ఇళ్లలో ఉపయోగించే ఉయ్యాల దగ్గర నుంచి కారు బయట వదిలి వెళ్ళిన వాహనాల దొంగతనాల వరకు ఈ సెన్సార్ల ద్వారా కనిపెట్ట వచ్చుని విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాలైన సెన్సార్లు, వాటి ఆపరేటింగ్ సిస్టంలు అందరినీ అలరించాయి.విజ్ఞానాన్ని నృత్య రూపకంగా ప్రదర్శించడం కొత్త ప్రక్రియ గా కనిపించింది. కార్యక్రమాన్ని ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి నిర్మల జోష్ణ ఆధ్వర్యంలో అధ్యాపకులు సరస్వతి, మాధురీ మార్గదర్శకులుగా బీఎస్సీ మూడవ సంవత్సరం భౌతిక శాస్త్ర విద్యార్థినిలతో నిర్వహించారు. కార్యక్రమ నిర్వాహకులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ, వైస్ ప్రిన్సిపల్ మరియు క్రిస్టియ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సిస్టర్ సుశీల ఇతర అధ్యాపకులు అభినందించారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి



**ఏలూరు, మేజర్‌న్యూస్:** విగ్నేశ్వరుని ఆశీస్సులతో నగర ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు అన్నారు. స్థానిక 50వ డివిజన్ ఎస్ఎంఆర్ నగర్ ఆర్చి వద్ద వినాయక చవితి సందర్భంగా శనివారం ఎస్ఎంఆర్ పెదబాబు ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఉన్న పాతూరి శ్రీను,గంట మోహన్ రావు(జిఎంఆర్) ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా ఎస్.ఎం.ఆర్ నగర్ ఆర్చి వద్ద వినాయక చవితి ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. దేవిధంగా ప్రతి సంవత్సరం నిమజ్జనం అనంతరం అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సంవత్సరం 2 వేల మందికి అన్నదానం ఏర్పాటుచేసి మా చేతులకు మీదుగా ప్రారంభించడానికి ఆహ్వానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఏలూరు నగరంలో ఈ సంవత్సరం అనేక ప్రాంతాల్లో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించారు.శాసనసభ్యులు బడేటి చంటి,మేయర్ నూర్జహాన్ పెదబాబు,నగరంలో అనేక వినాయక మండపాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకున్నామన్నారు. అయితే నగర ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు తీర్చేశక్తి కల్పించాలని విఘ్నేశ్వరుని ప్రార్థించామన్నారు. ఈకార్యక్రమంలో ఆలిమిల్లి విక్రమ్,కార్పొరేటర్లు బత్తిన విజయ్ కుమార్, దేవరకొండ శ్రీనివాసరావు,దారపు తేజ, ఈదుపల్లి పవన్,నున్న కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం



**ఏలూరు, మేజర్ న్యూస్:** ఏలూరు సిఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్–2024 పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రముఖ సినీ హీరో శ్రీ సుమన్ , ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,తపన ఫౌండేషన్ అధినేత గారపాటి సీతారామాంజనేయ చౌదరి (తపన చౌదరి), ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార జనసేన ప్రతినిధి రెడ్డి అప్పల నాయుడు పాల్గొన్నారు.

అనంతరం క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించి దేశానికి వన్నె తీసుకురావాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

# 16 మధ్యాహ్నం నుండి కోట దిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్తు నిలిపివేత

ఏలూరు,మేజర్‌న్యూస్: 16వ తేది సోమవారం ఏలూరు 1 వ పట్టణం లో గల కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధి లో గణేష్ నిమజ్జనం ఊరేగింపు సందర్భముగా మధ్యాహ్నం 02:00 గంటల నుండి రాత్రి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపదల చేయబడునని ఏపీ ఇపీ డి సి ఎల్ ఏలూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జె పి బి నటరాజన్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సమయములో కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధి లో గల మెయిన్ బజార్, అగ్రహారం, న్యూ మార్కెట్, గజ్జలవారి చెరువు ఏరియా, గడియార స్థంభం ఏరియా, కుండి సెంటర్, మెయిన్ బజార్, సత్యనారాయణ పేట, లంబాడి పేట, వెన్నవల్లివారి పేట, కెనాల్ రోడ్ మరియు పెరుగుచెట్టు ఏరియా పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడు నన్నారు. కావున వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.